

కుటుంబరావు—వర్తకుడు
కాంతమ్మ—అతని భార్య
రామచంద్ర—ఏకైకపుత్రుడు
కృష్ణమూర్తి—భూస్వామి

మొదటి రంగం

కుటుంబ: పేపరొచ్చిందా....అబ్బాయ్...బంగారం రేటు ఎలా వుందో చూడు నాయనా...నిన్నేరా. అస్తమానూ ఆ పుస్తకాలు పట్టుకొని ఏడుస్తుంటావేమిరా...కానీ లాభం వచ్చేది వుండదు కాని...

రామ: పట్టుకొస్తున్నా పేపరు నాన్నగారూ...67-10-0 ధర వుందండీ...

కుటుంబ: ఈవేళ 'జేడ' దిగిందన్నమాట! ఊఁ సరే.. ఒసే.. వంట అయిందా? ఏమిటే... ఇంట్లోనుంచి ఊడిపడవు... పది వంటలు చేసి పడేస్తున్నట్టున్నావ్... బండికి వేళవుతోంది..

కాంతమ్మ: మీదంతా చిత్రమండీ... పదికూరలంటారు లేకపోతే ఇరవై అంటారు...సోమవారం పదలం దోసకాయలు తెచ్చారో లేదో...కూరలు వండడానికేమున్నాయిలెండి.....నెయ్యి అయిపోయిందండీ.. మూడు రోజులనుంచి మొర పెట్టుకున్నా తీసుకొని రారాయె.

కుటుంబరావు: అయితే ఏబులం నెయ్యి నెల రోజుల్లో అయిపోయిందేమిటే ఇలా అయితే ఈ కుటుంబరావు 'దివాలా' తీశాడన్నమాటే...

కాంతమ్మ: మాటిమాటికి దివాలా దివాలా అంటారేమిటండీ అశుభం మాటలూ మీరూనూ?

కుటుంబరావు: లేకపోతే ఏమిటే? నీకేమి తెలుస్తోందంటున్నా...ఈవేళ 'జేడ' దిగింది బంగారం రేటు...ఇప్పుడు గుంటూరు వెళ్ళాలి...త్వరగా తేల్చు...

కాంతమ: ఇదిగో బెండకాయ వేపుడు పెట్టేసి...

కుటుంబరావు: అబ్బ! ఇప్పుడు బెండకాయ వేపుడు పెట్టకపోతే కొంప మునిగింది కాబోలు...ఆ! ఇదిగో. నిన్నే నే.. ఈ చీపురు బైట అరుగుమీద పడేసిందెవరే?

కాంతమ్మ: నా మతి మండ. ఇందాక ఊడుద్దామని అక్కడే పెట్టివేశా. వార్పు తీయాలని పరుగున వచ్చా ఇంట్లోకి. వచ్చి తీస్తానుండండి.

కుటుంబరావు: నేను చెప్పాను కదూ? నీ చల్లటి కాపురంవల్ల కుటుంబరావు దివాలా తీయడం ఖాయమేలే...ఎన్ని చీపుళ్లు కొన్నావో గుర్తుందా?

కాంతమ్మ: ఈ కాంతమ్మ పీక పిసుకుతున్నారు బాబు...అన్నింటిలోను మీకే కావాలి...నేనేదో దూబరాగా ఖర్చు చేస్తున్నాననేగా మీ ఉద్దేశ్యం?

కుటుంబరావు: ఏమన్నా అంటే అలా విసుక్కుంటావేమిటే? ఎవరైనా వస్తే వీధి అరుగుమీద కూర్చుంటారని చీపురుకట్ట తీయమన్నా కాని..

కాంతమ్మ: చాలెండి. సర్ది చెప్పడానికి మీవంతే...ఈలోపుగా పట్టుపంచె కట్టుకోండి...

కుటుంబరావు: అలాగే.. ఒరే అబ్బాయి... అదేమిట్రా ఆ గదిలో ఖాళీగా కూర్చోకపోతే ఆ చిట్టా అవర్జా తీసి పద్దులు చూడకూడదురా?

రామచంద్ర: ఏదో పనిచేయించకపోతే మీకు కడుపు నిండదుగా... చూస్తాను లెండి...

కుటుంబరావు: అది కాదురా నాయనా...ఇదంతా ఎవరికోసంరా ... ఆమాత్రం నేర్చుకొనకపోతే ఎట్లా బ్రతుకుతావురా...

రామచంద్ర: వ్రాస్తానన్నానుకదండీ.

కుటుంబ: అంత కోపంపడితే ఎట్లారా? కోపం కోమటింట్లో వుంటే కీడురా నాయనా...ఎంత మెత్తగావుంటే అంత మంచిది బాబూ...

రామచంద్ర: ఇది మరీ బాగుంది. ఇప్పుడే కదండీ ప్రాంసరీనోట్లు తిరగేయించారు...కొంచెం విశ్రాంతి తీసుకొన్నానో లేదో...

కుటుంబ: వెయ్యి కళ్లుండాలిరా... లోకం సంగతి నీకేం తెల్సు...కోమటి అంటే అందరికీ లోకువకదరా. జాగ్రత్తగా బాకీలు వసూలు చేసుకుందామనే ఆనోట్లు చూడమన్నాను. ఇంతకీ నిన్న రాత్రి సినీమాకు రూపాయి ఇవ్వలేదనే కదూ కోపం?

రామచంద్ర: అదేమీ కాదు.

కుటుంబ: ఒరే, ఖర్చు పెట్టడంచేతనయిందికాని నీకు, కానీ సంపాదించగలవా నువ్వు? అయినా రెండుసెలలుకూడా అవలేదు సినీమాకు వెళ్లి.. గడిగడికీ ఇలాగైతే సంసారం ఇంకేమైనా వుంటుందిరా...

రామచంద్ర: ఎలాగైతే ఇచ్చారులెండి బోడి రూపాయి...

కుటుంబ: నీకెన్నోసార్లు చెప్పా, ముక్కున ఆకోపం వద్దని ... బోడిరూపాయి అంటావేమిట్రా! లక్ష్మిని అట్లా దూషించవచ్చురా...లెంపలు వేసుకో, కళ్లు పోతాయ్ వెధవపీనుగా.

రామ: ఎప్పుడూ ఇంతేమీరు...ఇదిగో లెంపలు వాయించుకుంటున్నాను లెండి.

(భార్య లోపలనుంచి భోజనానికి, రమ్మనిపిలుస్తుంది బిగ్గరగా)

కుటుంబ: ఊఁ సరే లే భోజనానికి. భోజనం చేసి పాపయ్య తొమ్మిది అణాలు ఇవ్వాలి అడిగి తీసుకొనివచ్చి మీ అమ్మకు ఇయ్యి.

రామ. సరే లెండి.

కుటుంబరావు: ఏమే...మొన్న కరేపాకుశెట్టు అమ్మాంకదా... రూపాయి పావలా వెంకమ్మ తెచ్చి ఇచ్చిందా?

కాంతమ్మ: ఆ ఇచ్చిందండోయ్. మర్చాను మీతో చెప్పడం...

కుటుంబ: ఆ మరుపే వుండకూడదంటాను...ఆవేళ చూశాను పెరుగు దానికి అణా ఎక్కువ ఇచ్చావ్!

కాంత: పదేళ్ళ సంగతి ఇప్పుడెందుకండీ...ఆ.. వడియాలు తినరేం?

కుటుంబ: ఇన్ని వడియాలు ఎందుకు చెప్పు.. నెయ్యి లేదమిటే.. పోనీలే... ఒరే అబ్బాయీ.. నీవు మర్చిపోకురోయ్ పాపయ్యదగ్గరకు వెళ్ళడం... ఏమెవ్... మిమను కుట్టువాడు తలగడగుడ్డ పట్టుకొచ్చాడేమిటే?

కాంత: లేదండీ..... ఇంత ఆలస్యం దేనికో మరి...

కుటుంబ: సరే నీవు వచ్చేటప్పుడు ఆ తలగడగుడ్డ అడిగి తీసుకొని రారా...

రామచంద్ర: అలాగేనండీ...గుంటూరు వెళ్తున్నారుకదూ! నాకు షర్టింగ్ క్లాత్ ఏమైనా...

కుటుంబ: మొన్న సంక్రాంతికి కుట్టించుకున్నావ్...అప్పుడే బట్టలేమిట్రా ఎన్నివున్నా సరిపోవేమిటి?

రామ: అన్నీ ఎన్ని వున్నాయ్? అన్నీ కురచ అయిపోయాయ్. కొన్ని బొత్తిగా చిరిగిపోయాయ్.

కుటుంబ: చిరిగిపోతే మిషనోడిచేత కుట్టించుకోవాలి కాని పారేస్తావేమిట్రా. కురచైపోతే తొడుక్కోవడానికేం?... ఇదేమైనా మజ్జిగ, తపాలానిండా వుంది? ఎక్కువైతే అర్ధణామజ్జిగ తగ్గించివేయడానికి రామూ?

రామ: బాగా పల్చగా చేసిందంతే... ఆ బట్టలు వేసుకొని, స్కూలుకు వెళ్ళడానికి సిగ్గుగాకూడా వుంది...మీరేమో...

కుటుంబ నేను చొక్కాయలేకుండా వెళ్ళడం లేదురా బజారులోకి. ఒక రను కుంటాగని నడిస్తే కొంప నట్టేటిలో కలవవలసిందే..

రామ: పోనీలెండి...... ఎన్నాళ్ళు చెప్పినా ఇలాగే చెప్పారు....పుస్తకాలు కొనుక్కోవాలి... లెఖ్ఖ ఇవ్వండేమైనా.

కుటుంబ: బండికి టైము అయిపోయినట్లుంది.. దొరుకుతుందో, దొరకదో...ఆ పాతపుస్తకాలు ఏమి చేశావురా మరి?

రామ: సుబ్బారావు అనేబీదోళ్ళబ్బాయి అడిగాడు.. ఇచ్చివేశాను...నాకు పనికి రావుగా.

కుటుంబ: (నోరు గట్టిగా నొక్కుకుంటూ) అవ్వ! ఇలాగైతే ఇక దివాలా తీయవలసిందే...సగం డబ్బు అయినా ఇవ్వకపోతే ఎట్లా? నీ తెలివి మండినట్టే వుంది. మా నాన్న ముందుగా ఎవరికో ఇస్తానని చెప్పారట అని అడిగి తీసేసుకో.

రామ: బాగానే వుంది.. సరేలెండి.

కుటుంబ: అన్నీ నీకు తోచినట్టుగానే చేస్తావన్నమాట... పెద్దలతో చెప్పక్కరలేదన్నమాట.. వాటిని అమ్ముకుంటే కొంత డబ్బు వస్తుంది. నీవు కూడా ఏ పాతవో కొనుక్కో...పోనీ శేషావతారం బావగారబ్బాయిని అడిగి తీసుకోకూడదూ?

రామ: ఆ మరే. ఎవరిస్తారేమిటి? మనం అమ్ముకోవాలి...వాళ్ళు దానం చేయాలి కాబోలు...

కుటుంబ: ఏడ్చావులే...ఇంత దద్దమ్మవు అయిపోతే ఎట్లారా? ఏమేవ్... నిన్నే...అబ్బబ్బ...బండికి టైముఅయిపోయింద...త్వరగా శకునం రావే...

కాంతమ్మ: వస్తున్నానండీ..... అక్షరం చెప్పి మరీ వెళ్తారు కొంప మునిగినట్టు. ఎప్పటినుంచో ఈ ప్రయాణం...

కుటుంబ: (వెళ్తూ) జాగ్రత్త ఇల్లు... తలుపులు వేసుకొని మరీ పడుకోండి... రేపు సాయంత్రానికి వచ్చివేస్తానులే... ఒరే...అబ్బాయ్...ఆ బాకీ వసూలు చేయరోయ్ వెళ్ళి...ఇప్పటికే చాలా రోజులైపోయింది...(కంగారుగా వెళ్తాడు)

*   *   *

(కొద్ది నిమిషాలు శబ్దం)

*   *   *

(తలుపుకొట్టిన శబ్దం వీధిలో)

కాంతమ్మ: (లోపలనుంచే) ఎవరండీ?

కృష్ణమూర్తి: నేనండీ....: కృష్ణమూర్తిని.. కుటుంబరావుగారు లేరండీ...

కాంతమ్మ: ఎందుకండీ?

కృష్ణ: ఉన్నారో లేరో చెప్పకూడదామ్మా, ఎందుకో మీకెందుకంటా.

కాంత: చెప్తే పోయిందేముందీ... అడగమన్నారు కాబట్టి అడుగుతున్నాం.

కృష్ణ: (విసుగ్గా) వారు నాకు డబ్బు ఇవ్వాలి లెండి...

కాంత: ఎందుకివ్వాలి? ఎప్పుడిచ్చారు మీరు?

కృష్ణ: ఆడవాళ్ళకు ఇవన్నీ ఎందుకమ్మా? వారు ఉన్నారా లేరా అని అడుగుతుంటే అన్నీ ఆరాలు తీస్తారు...

కాంత: గుంటూరు వెళ్ళారండీ.. అంత కోపమైతే ఎలాగండీ.. వారం రోజుల వరకు రారు...

కృష్ణ: అదీ సంగతి.. నేను డబ్బుకొచ్చాననేసరికి ఇంత రాద్ధాంతం చేశారు... తెలివంటే అలాగుండాలి...

కాంత: మాకేమి తెలుసండీ.. వారం రోజులవరకు రానన్నారు కాబట్టి చెప్పాం...

కృష్ణ: సరే లెండి.. వచ్చి వెళ్ళానని చెప్పండి...(వెళ్ళబోతుంటే)

కుటుంబ: (చిరాకుగా వస్తూ) ఛీ ఛీ కాలవపల్లెలదగ్గరకు వెళ్ళేసరికి బండి కూత వేసేసింది.. ఓహోహో...కృష్ణమూర్తిగారా? వెళ్ళిపోతున్నారేమిటి? రండి రండి—ఏమిటి విశేషం?

కృష్ణ: అప్పుడే వచ్చారే.. వారం రోజులవరకు రారని చెప్పారు మీఇంట్లో..

కుటుంబ: అవునండి...బంధువుల ఇంటికి వెళ్దామనుకుని...ఆ! దానికేం గాని దాహం కావాలా? ఈమధ్య ఎక్కడా కన్పించడంలేదే?

కృష్ణ: పొలంపనులతో సరిపోతోందండీ...తీరుబడి ఎక్కడ దొరుకుతోంది... కొంచెం పనుండి వచ్చా...

కుటుంబ: ఇప్పుడే వచ్చేస్తా... కూర్చోండి బాబూ. పదినిమిషాలంతే... బట్టలు మార్చుకొని వస్తా.

కుటుం: ఏమేవ్ ... నిన్నే (లోన కేకలు)

సిద్ధముగానున్నది!

రాజూ - పేదా

మార్క్ట్వేన్

అనువాదం:

నండూరి రామమోహనరావు

★

వెల రెండురూపాయలు

పోస్టుఖర్చులు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల

మద్రాసు 1.

శ్రీమదాంధ్ర

మహాభారతము

ఉద్యోగపర్వము

ఆంధ్రగ్రంథమాల,

నెం. 7, తంబుచెట్టి వీధి, మద్రాసు.

వెల రు 12/-లకు తగ్గింపబడినది

బైనాక్యులర్సు

అమెరికా జపాన్లో తయారుచేయబడినది.



10 సం లు పూచీ దూరపు వస్తువులను ముఖం ముందుకు తెచ్చు శక్తివంతమై అనేక విధముల సద్దుటకు వీలైన తెన్సు అమర్చ బడినది పోస్టేజి-ప్యాకింగు రు 1/- అదనం 15 రోజుల తర్వాత ధర రు 30/-లకు హెచ్చింపబడును

International Traders

(W) P. O. Box 6756, Calcutta7

కాంత : వస్తున్నానండీ...కిరసనాలు పోస్తున్నా లైట్లలో...

కుటుంబ. ఎప్పుడూ కిరసనాలేనా ఏమిటే...ఇలాగైతే దివాలా తీయవలసిందే...రాత్రులు పెద్ద వత్తుచేసి, కాగడాలలా వుంచకపోతే ఆర్పుకోకూడదూ! ఇంకెలా బ్రతుకుతావే...

కాంత : మీరు మరీనండీ...ఇంత పిసినిగొట్టు అయిపోతున్నారేమిటి ?

కుటుం : ఇదంతా ఎవరికోసమే...నేనెంత చమటోడ్చి సంపాదిస్తున్నానో నీకు తెలియదాయె.. ఒబ్బిడిగా ఖర్చు కావాలంటున్నా.. ఈ సంవత్సరం ఎంత ఖర్చు అయిపోయిందో తెలుసా? ఇదిగో తాళం చేతులు ఇలా ఇయ్యి...

కాంత : పరుపు క్రింద పెట్టానండీ...

కుటుంబ : అవ్వ! పరుపుకింద అంత అజాగ్రత్తగా పెట్టేస్తే ఎవరైనా తీసేస్తే ఇంకేమైనా వుందా? అబ్బాయికంటబడితే ఇనుపపెట్టె బద్దలు కొట్టడూ?

కాంత : వాడిమీద అలా విరుచుకుపడతారేమిటండీ ... ఒక్కగాని ఒక్క కొడుకు...ఖర్చో ఖర్చో అంటారు...

కుటుం : వాడెంత ఖర్చు చేస్తున్నాడో నీకు తెలుసా? నాలుగు రూపాయల మూడు అణాలు బాకీవుందట కాఫీ హోటల్లో..ఇంకేమైనా వుందాకొంప? వెధవ వేషాలు కాకపోతే మరేమిటి? అవి తినకుండా వుండలేడూ? నీవు వాడ్ని వెనకేసుకొనిరావడంచేతే వాడిలా చెడిపోతున్నాడు ...ఆ మర్చాను...ఆ గోనెసంచి ఆంజనేయులుగారు పట్టుకొచ్చి ఇచ్చారా?

కాంత : లేదండీ...

కుటుం : నేను చెప్పానుగా ఆ వేళ లేదంటే పోయేది...అబ్బాయిని పంపి తెప్పించుకోడం తెలియదాయె. సరుకు గడప దాటితే ఏట్లో కలిసినట్లే.. (విసురుగా బయటికొస్తాడు)

కుటుంబ : ఆలస్యమయింది కృష్ణమూర్తిగారూ. మరేమీ అనుకోకండి...ఆ ఏమిటి సెలవివ్వండి.

కృష్ణ : ఊరు కెళ్తున్నామండి. దొంగల భయం ఎక్కువగా వుందాయె...మీరు బహు జాగ్రత్తగల మనుష్యులు...ఆ పది వేలు నగదు.. ఆ నగలు భద్రంగా మీ దగ్గరవుంచి వెళ్దామని...

కుటుంబ : ఎంతమాట సెలవిచ్చారు? అన్ని వేలు నాదగ్గరమాత్రం...

కృష్ణ : నేను మరెవ్వరి దగ్గరికీ వెళ్ళనుసుమండీ... మీరంటే తెలిసినవారని, నెమ్మదస్తులని, నమ్మకస్తులని కదండీ... మాకేముంది వ్యాపారం చెప్పండి. ఆ భూములమీద వచ్చే ఆదాయం తప్ప .. ఏదో మీ పుణ్యమా అంటూ హాయిగా గడిచిపోతోంది...

కుటుంబ : హీ హీ.. చిన్నప్పటినుంచి స్నేహితులం. ఒక వీధిలో వుంటున్నాం. ఆమాత్రం సహాయంగా లేకపోతే ఎట్లాగలెండి...హీ హీ. సరే మీ ఇష్టం...

కృష్ణ : సాయంత్రంబండికి వెళ్తానండి...ఇవిగో జాగ్రత్తగా వుంచండి... మాకు మీకంటె ఎవరున్నారు చెప్పండి...

కుటుం : హీ హీ ఔనుకదండీ మరి. జాబితా రాసుకోనివ్వండి. సొమ్ముతో పని కదండి...పీకలు పోయినా లక్ష్య విషయంలో...ఆ నోట్లు అవీ చూడనివ్వండి. ఇదంతా శ్రమ సుమండీ నాకు. మీరు ఎప్పుడొచ్చినా అణా పైసలతో అప్పజెప్పాలి చూడండి మరి...

కృష్ణ : ఆ వెళ్ళవస్తానండి...కొంచెం అర్జంటు పనుంది...(వెళ్తాడు)

కాంత : అదేమిటండీ. మీరే డబ్బు ఇవ్వాలన్నాడు...

కుటుంబ : వెర్రిబాగులవాడు...ఏదో తాతలు సంపాదించిపోయారు వందఎకరాలు...అలాగనక ఇంకేమంటాడు...బుర్ర వుంటేగా...

కాంత : మనిషి వున్నారో లేదో అంత తెలిగ్గా చెప్పివేస్తాం కాబోలు. నేనే ఇవ్వాలంటే, కూర్చోండని చెప్పేదాన్ని.

కుటుం : ఆ వీధితలుపులు భద్రంగా వేసిరా...ప్చ్. రహస్యం. చివరికి నీ పుట్టింటివాళ్లకుకూడా చెప్పకూడదుసుదూ. ఈవేళ రాత్రి దొంగలు పడ్డారని గట్టిగా అరుద్దాం. ఈ సొమ్మూ, మన నగలూ, ఏభైవేల కేష్ దొంగలొచ్చి ఎత్తుకుపోయారందాం...నీవు నిజంగా ఏడ్చివేయ్... నెత్తీ నోరూ బాదుకోవాలి...

కాంత : అదేమిటండీ...

కుటుం : ఇదివరకు చెప్పలేదేమిటే... బ్రతికివుంటే బాకీ పోదని...ఈ కృష్ణమూర్తి ఇదివరకు వందరూపాయలు పట్టుకొనివెళ్ళి మూడు సంవత్సరాలైనా, నోటు తిరగరాసి ఇమ్మంటే కొట్టొచ్చాడుకదటే. ఇప్పుడు పిట్ట దొరికింది. కండబలం వుందని అప్పుడు ఎగిరెగిరిపడి బాకీ ఎగొట్టాడు... నే నెవర్నో తెలుసా? కుటుంబరావుని... మెల్లిగా, మెత్తగా, మంచిగా...చూస్తావుగా నా నాటకం.. ఇలా వూరుకుంటే కొంప దివాలా తీయవలసిందే...

కాంత : ఊరుకుంటాడండీ ?

కుటుం : కోమటి కాళ్ళు తేలేసి, "బాబు బాబు" అంటే ఎవరికి గుండెలు కరగవే? నే చెప్తాగా.. మరి ఎలా గనుకున్నావ్ డబ్బు సంపాదన? మా నాన్న ఎలా సంపాదించాడో తెలుసా?

కాంత : సరేగాని ఎలా వచ్చారు దొంగలంటే?

కుటుంబ : పిచ్చిదానా! పైగా పోలీసు కేసు అయితే, దొరికి ఏడుస్తుందేమిటని, ఊరుకుంటాం గప్ చిప్ గా. అడిగిన వాళ్ళకందరికీ "దివాలా" తీశామని తెలిసిపోతుంది...అంతే...ఇంత చమటోడ్చి ఎవరికోసమే...వెర్రిదానా! అబ్బాయికి చెప్పకుసుమీ... డబ్బు సంపాదించడం ఒక ఎత్తు, ఖర్చుపెట్టడం ఒక ఎత్తు...

కాం : అమ్మో...

కుటుంబ. ఛీ...అంత భయమైతే కోమటి బ్రతికినట్టే.. గుండె ధైర్యం చేసుకో...అబ్బాయిని మేనమామగారింటికి రాజమండ్రి పంపేద్దాం. చదువుకుంటూ డక్కడ...ఉక్కబోసి వేస్తోంది... విసనకర్ర పట్టుకొనిరా...

కాంత : ఇదుగోనండీ...

కుటుం : ఇలా చించేసిందెవరే...ఇలాగైతే దివాలా తీయవలసిందే...ఎన్ని విసనకర్రలో!...పొదుపు లేదేమిటే...

కాంత : దివాలా! దివాలా!! (గింజుకుంటూ లోనికి వెళ్ళిపోతుంది.) ★

GOVERNMENT OF MADRAS
మద్రాసు సర్కారు ఉత్పత్తి
కేరళ సాండల్‌వుడ్ సబ్బు
(పరిశుద్ధమైన తైలమునుండి తయారైనది)
దినమంతా - తాజాగా వుండుటకు
ఇండస్ట్రీస్ & కామర్సు శాఖ
కేరళ సోప్ ఇన్‌స్టిట్యూట్
కోజికోడ్.
K S-28